విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

బుధవారం 14 ఆగస్టు 2024 8 పేజీలు

పండుగలా నిర్వహిద్దాం

- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు
- జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా వెల్లడి

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. వేడుకల్లో ప్రొటోకాల్ తప్పనిసరిగా పాటించాలని, కార్యక్రమ నిర్వహణలో సమన్వయ లోపం రానివ్వకూడదని అధికారులకు సూచించారు. పోలీసు కవాతు, శకటాల ప్రదర్శనలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్దిష్ట సమయంలో పూర్తిచేయాలని సూచించారు.

విశాలాంధ్ర-ఒంగోలు : 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా జిల్లా అధికారులను ఆదేశించారు. ఇందుకు వేదిక అయిన పోలీసు పరేడ్ గ్రౌండ్‌ను మంగళవారం ఆమె సందర్శించి ఈ దిశగా చేస్తున్న ఏర్పాట్లను ఎస్పీ ఏ.ఆర్.దామోదర్, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణలతో కలిసి పరిశీలించారు. ఈ వేడుకలలో పాల్గొనేందుకు, వీక్షించేందుకు వచ్చే వారి హోదాను, సంఖ్యను దృష్టిలో పెట్టుకుని ఏర్పాట్లు చేయాలని అధికారులకు కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రొటోకాల్ కచ్చితంగా పాటించాలని అన్నారు. కార్యక్రమ నిర్వహణలో సమన్వయలోపం లేకుండా చూసుకోవాలని చెప్పారు. అతిథులకు సీట్ల కేటాయింపు, వాహనాల పార్కింగ్, భద్రత ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వేడుకలను వీక్షించేందుకు వచ్చే వారికి తాగు నీరు, ఇతర స్నాక్స్ అవసరమైన స్థాయిలో అందుబాటులో ఉంచాలన్నారు. పోలీసు కవాతు, శకటాల ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్దిష్ట సమయం ప్రకారం జరిగేలా పర్యవేక్షించాలన్నారు. ఆయా శాఖల పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలను తెలియజేసేలా స్టాల్స్ ఉండాలని, ఈ దిశగా వీటి ఏర్పాట్ల విషయంలో శ్రద్ధ పెట్టాలని కలెక్టర్స్పష్టం చేశారు. ఎస్.పి. మాట్లాడుతూ ఈ వేడుకలకు అతిథులు, ప్రముఖులు, విద్యార్థులు హాజరవుతున్నందున అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా చూడాలని చెప్పారు. వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారి వెంట ఏ.ఎస్.పి.లు నాగేశ్వరరావు, అశోక్ బాబు, డి.ఆర్.ఓ. విశ్వేశ్వరరావు, ఒంగోలు ఆర్.డి.ఓ. సుబ్బారెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు.

జాగ్రత్తలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాలను

నివారించాలి

విశాలాంధ్ర-సింగరాయకొండ : జాగ్రత్తలతోనే రోడ్డు ప్రమాదాలను నివారించటం సాధ్యపడుతుందని ఎస్పీ దామోదర్ తెలిపారు. సోమవారం అర్ధరాత్రి సింగరాయకొండ జాతీయ రహదారిపై కారు రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాద వివరాలను తెలుసుకునేందుకు మంగళవారం ఆయన ఘటన స్థలానికి వెళ్లి విచారించారు. సింగరాయకొండ సీఐ హజరత్ అయ్య, ఎస్సై శ్రీరామ్‌తో సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును అడుగగా సీఐ హజరతయ్య వివరాలు తెలుపుతూ తిరుపతి నుండి నరసాపురం వెళుతున్న క్రమంలో కారు డివైడర్ రాళ్లను ఢీకొట్టగా ఆ రాయిని తొలగించబోయే సమయంలో మరొక టెంపో వెహికల్ తిరగబడడంతో ఈ ప్రమాదం జరిగిందని గాయపడిన వారిని అంబులెన్స్‌లో ఒంగోలు రిమ్స్‌కు తరలించామని తెలిపారు. అత్యవసర విమాన నిలుపుదల ప్రాంతం కావడంతో తగు జాగ్రత్తలు తీసుకోవాలని రహదారి భద్రత సూత్రాలను పాటిస్తూ గమ్యాన్ని చేరుకోవాలని ప్రయాణికులకు కోరారు. రోడ్డుపై డేంజర్ స్పాట్లను గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఎస్పీ ఆదేశించారు

ఘనంగా హర్ ఘర్ తిరంగా..

50 అడుగుల జాతీయ జెండాను ప్రదర్శిస్తూ అవగాహన ర్యాలీ

ఇళ్లు, ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయ జెండా ఎగురవేయాలి

మునిసిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్, ఎమ్మెల్యే వేగేశన పిలుపు

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కోరుతూ మంగళవారం యాభై అడుగుల జాతీయ జెండా చేతపట్టి పట్టణంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్, ఎమ్మెల్యే వేగేశన పాల్గొని అమరవీరుల బలిదానాల వలనే మనం స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తున్నామని గుర్తు చేశారు. బాపట్ల పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్ వద్ద నుంచి హర్ ఘర్ తిరంగా ర్యాలీలో విద్యార్థులతో కలిసి జిబిసి రోడ్ పాత బస్టాండ్, అంబేద్కర్ సర్కిల్, భావన్నారాయణ స్వామి గుడి మీదుగా ఎమ్మార్వో ఆఫీస్ వరకు ఎన్.సి.సి విద్యార్థులు జాతీయ జెండాలు చేపట్టి నినాదాలు చేస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు.

2లో

-విశాలాంధ్ర, బాపట్ల టౌన్ :

అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్ నిలిపివేత

మంత్రి అనగాని సత్య ప్రసాద్

అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్లు మూడు నెలల పాటు నిలిపివేస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో వైసీపీ నేతలు కుట్ర పూరితంగా ఎస్సీ,ఎస్టీల అసైన్డ్ భూములను చౌకగా కొట్టేశారని విమర్శించారు.

విశాలాంధ్ర - రేపల్లె : ఒరిజినల్ అసైనీలకు లబ్ధి చేకూర్చేందుకే ఫ్రీ హోల్డ్ చేసిన అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్లు మూడు నెలల పాటు నిలిపివేస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వైసీపీ నేతలు కుట్ర పూరితంగా ఎస్సీ, ఎస్టీల అసైన్డ్ భూములను చౌకగా కొట్టేశారని మంత్రి అనగాని వివరించారు. అసైన్డ్ చట్టానికి సవరణ వస్తుందని ముందే తెలుసుకొని వైసీపీ నేతలు ఒరిజినల్ అసైన్డల నుండి అతి తక్కువ ధరలకే భూములను కొనేశారని మంత్రి పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అనర్హులకు అసైన్డ్ భూములను ఫ్రీ హోల్డ్ చేశారన్నారు. కొన్ని ప్రభుత్వ భూములను కూడా నిషేధిత జాబితా నుండి ఫ్రీ హోల్డ్ చేయటం జరిగిందన్నారు. ప్రజా అవసరాలకు ఉంచిన ప్రభుత్వ భూములను ఫ్రీ హోల్డ్ చేసి రిజిస్ట్రేషన్లు చేశారన్నారు. రిజిస్టర్ అయిన అసైన్డ్ భూముల్లో కొన్ని నిబంధనలకు విరుద్ధంగా గిఫ్ట్ డీడ్లుగా చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారని మంత్రి అన్నారు. 20 ఏళ్ల పరిమితి దాటని భూములను కూడా ఫ్రీ హోల్డ్ చేసినట్లు సమాచార ముందన్నారు. జరిగిన తప్పులన్నింటినీ సరిచేసేందుకే మూడు నెలల పాటు రిజిస్ట్రేషన్లు నిలిపివేస్తున్నట్లు రెవెన్యూ మంత్రి అనగాని తెలిపారు. ఒరిజినల్ అసైనీలకు వందకు 100శాతం పూర్తి న్యాయం చేస్తామ న్నారు. ఫ్రీ హోల్డ్ పేరుతో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు ఉంటాయని మంత్రి హెచ్చరించారు.

గృహ నిర్మాణాల్లో లక్ష్యాలు చేరుకోవాలి

గృహ నిర్మాణాలలో లక్ష్యాలు చేరుకోవడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లో ఆయన మాట్లాడుతూ పక్కా గృహ నిర్మాణాలు వేగంగా జరిగేలా లబ్ధిదారుల్లో చైతన్యం తీసుకురావాలని అధికారులకు సూచించారు. నిర్మాణాలకు అవసరమైన వనరులు సమకూర్చుకోవాలని తెలిపారు.

- విశాలాంధ్ర , బాపట్ల

2లో

కూటమి ప్రభుత్వం కార్పొరేట్‌లకు కొమ్ము కాస్తోంది

డాక్టర్ అశోక్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-సింగరాయకొండ : రాష్ట్ర పేదప్రజలకు విద్యా వైద్యాన్ని దూరం చేయడమే కాకుండా కూటమి ప్రభుత్వం కార్పొరేట్ వ్యక్తుల కొమ్ముకాస్తుందని వైయస్సార్సీపి రాష్ట్ర వైద్య విభాగ అధ్యక్షుడు డాక్టర్ అశోక్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం తన నివాసంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న పిపి విధానం పేద ప్రజలకు అన్యాయం చేయడమేనని అన్నారు. వైయస్సార్సీపి ప్రభుత్వం ఉన్నప్పుడు పేద విద్యార్థులకు బడుగు బలహీన ప్రజలకు విద్యని వైద్యాన్ని పెద్దపీట వేసి అందరికీ అందుబాటులో ఉండే విధంగా వైద్య సదుపాయాలు కూడా ఇంటి వద్దకు వచ్చే సరికొత్త నిర్ణయాలతో ప్రజలకు మేలు చేసే విధంగా వైద్య రంగాన్ని తీసుకొని వచ్చారు. ఎన్నడూ లేని విధంగా ఆంధ్ర రాష్ట్రంలో ఎన్నో వైద్య కళాశాలను ఏర్పాటు చేశారు. అయితే ఆ వైద్య కళాశాలను ఈ ప్రభుత్వం విద్య వైద్యం ప్రైవేటు వారి ఆధీనంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవడం దారుణమని ఈ సంఘటనలతో విద్యా విధానంలో ప్రైవేటు సంస్థలు కోట్ల రూపాయల దోపిడీ చేస్తారని అలాగే ప్రభుత్వ వైద్యం కూడా ప్రజలకు అందుబాటులో లేకుండా ఉంటుందని తెలిపారు. ఈ తరహా చర్యల వల్ల పేద విద్యార్థులు ఎంతో ఉన్నతమైన వైద్య వృత్తి కోర్సులకు చేరుకునే లక్ష్యం ఉండదని డబ్బుతోనే విద్యారత కొనుక్కునే స్థాయికి ఈ ప్రభుత్వం రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళ్తుందని ఈ తరహా నిర్ణయాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నట్లు బత్తులఅశోక్ కుమార్ రెడ్డి తెలిపారు.

ఘనంగా గ్రంథపాలకుల దినోత్సవం

విశాలాంధ్ర-గిద్దలూరు : స్థానిక రేడియో బావి కూడలి నందుగల గ్రంథాలయంలో గ్రంథాలయ పితామహులు స్వర్గీయ యస్ ఆర్ రంగనాథన్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి గ్రంథపాలకుల దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆజాది కా అమృత మహోత్సవం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో జాతీయ జెండా ప్రదర్శన నిర్వహించి స్వాతంత్ర సమర వీరుల స్మరించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాలకురాలు ప్రసన్నకుమారి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

14న యువ జాగృతి

విశాలాంధ్ర-చీమకుర్తి : ఆగస్టు 14వ తారీఖున చీమకుర్తి ఎమ్మెస్సార్ కాలేజీలో యువ జాగృతి ప్రోగ్రాం జరుగుతుందని ప్రిన్సిపల్ శివారెడ్డి తెలియజేశారు. ఈ యువ జాగృతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాపట్ల పార్లమెంట్ సభ్యులు తేనేటి కృష్ణ ప్రసాద్, మరియు సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బి.ఎన్. విజయకుమార్, పాల్గొంటారని, ఈ కార్యక్రమానికి సమన్వయకర్తలుగా డాక్టర్ మాధురి హరికృష్ణ మరియు పొత్తుని నాగార్జున వివరిస్తారని తెలియజేశారు.

ఎమ్మెల్యేను కలిసిన తహసీల్దార్

విశాలాంధ్ర-పీసీపల్లి : కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహరెడ్డిని పీసీపల్లి తహసిల్దార్ సిహెచ్ ఉష మంగళవారం ఉగ్ర క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్రకు పుష్పగుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.

మాదకద్రవ్యాలకు బానిసలు కావొద్దు

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు ఉపయోగించకుండా గట్టి నిఘా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అధ్యక్షతన మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి, డ్రగ్స్ లాంటివి సాగు, రవాణా చేయ కుండా చూడాలన్నారు. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలు ఉపయోగించకుండా పాఠశాలల్లో, కళా శాలల్లో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వ హించాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో, వసతి గృహాల్లో కమ్యూనిటీ డ్రైవ్ చేపట్టాలన్నారు. చెక్ పోస్టల వద్ద, సరిహద్దు ప్రాంతాలలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణాపై నిఘా ఉంచా లని, ఎక్కడి నుంచి రవాణా జరిగే అవకాశం ఉందో పరిశీలించి ముఖ్యమైన బ్లాక్ స్పాట్లను గుర్తించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడా గంజాయి సాగు చేయడానికి వీలు లేకుండా చర్యలు చేపట్టాలని, గిద్దలూరు, వై.పాలెం తదితర మారుమూల ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో పలు చోట్ల పోస్టర్లను, ఐఈసీ మెటీరియల్ ను ప్రదర్శించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఏ ప్రాంతంలో, ఏ మెడికల్ షాపులో ఎక్కువగా మత్తు సంబంధిత మెడిసన్ అమ్మకాలు జరుగుచున్నాయో డ్రగ్స్ కంట్రోల్ అధికారులు నిఘా ఉంచాలని, అలాగే ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు సంబంధిత మెడిసన్ ను అమ్మరాదనీ, ఈ విషయాలపై సంబంధిత మెడికల్ షాపు వారికి అవగాహన కల్పించడంతో పాటు మెడిసన్ అమ్మకాలు, కొనుగోలుకు సంబంధించిన రిజిస్టర్స్ పక్కాగా నిర్వహించేలా డ్రగ్స్ కంట్రోల్ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్, అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్.పి ఎ.ఆర్ దామోదర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎక్కడా గంజాయి, డ్రగ్స్ వినియోగం లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. డ్రగ్స్ సరఫరా, వినియోగం కూడా శిక్షార్హమేనన్నారు. జిల్లాలో గంజాయి, డ్రగ్స్, అక్రమ మద్యం, నాటు సారా అమ్మకాలు, రవాణాపై పెద్ద ఎత్తున నిఘా పెట్టామన్నారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ద్వారా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. డ్రగ్స్ పంపిణీ చేసే పెడ్లర్స్ ను గుర్తించి వారిపై కఠిన కేసులు నమోదు చేస్తున్నట్లు ఎస్.పి తెలిపారు. జిల్లాలో గత నెల జులై మాసంలో 4 అక్రమ గంజాయి రవాణా కేసులను నమోదు చేసి 19 మందిని అరెస్ట్ చేసి 43.4 కేజీల గంజాయిని సీజ్ చేయడం జరిగిందని, అలాగే ఈ నెలలో 1 కేసును నమోదు చేసి 5మందిని అరెస్ట్ చేసి 5 కేజీల గంజాయిని సీజ్ చేసినట్లు ఎస్.పి తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ నాగేశ్వర రావు, జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర రావు, డిటిసి సుశీల, ఒంగోలు ఆర్డీఓ సుబ్బా రెడ్డి పాల్గొన్నారు.

గృహ నిర్మాణాల్లో లక్ష్యాలు చేరుకోవాలి

కలెక్టర్ జె.వెంకటమురళి

విశాలాంధ్ర - బాపట్ల : గృహ నిర్మాణాలలో లక్ష్యాలు చేరుకోవడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. గృహ నిర్మాణాలలో వంద రోజుల ప్రణాళికపై జిల్లా, మండల స్థాయి అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన సమీక్ష నిర్వహించారు. పక్కా గృహ నిర్మాణాలు వేగంగా జరిగేలా లబ్దిదారులలో చైతన్యం తీసుకురావాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. నిర్మాణాలకు అవసరమైన వనరులు సమకూర్చుకోవాలన్నారు. సిమెంటు, ఇనుము, ఇసుక వంటి సామాగ్రి అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. బాపట్ల జిల్లాలో 50,415 గృహాలు మంజూరు కాగా ఇప్పటివరకు 16,348 గృహాల నిర్మాణం పూర్తయిందన్నారు. వంద రోజులలో 1,742 గృహాలను నిర్మించాలని లక్ష్యంతో అధికారులు పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. రానున్న సంవత్సరం జూన్ లోగా 22,001 గృహాల నిర్మాణాలను పూర్తి చేయాలని ఆయన సూచించారు. అలాగే 6000 గృహాలు ఒక దశ నుంచి మరొక దశలోకి వెళ్లేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా లబ్ధిదారులు తమ గృహాలు నిర్మించుకునేలా చైతన్య పర్చాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం నుంచి రుణాలు మంజూరైనప్పటికీ గృహ నిర్మాణాలు మొదలు గాకపోవడంపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. గృహాలు నిర్మించుకునే వారికి ఇసుక అవసరమైతే కూపన్స్ ఇవ్వాలని ఆయన చెప్పారు. తద్వారా ఇసుక సమస్య లేకుండా చూడాలన్నారు. మండల, గ్రామ, సచివాలయాల స్థాయిలో సూక్ష్మ ప్రణాళికలు రూపొందించు కోవాలన్నారు. నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆయన ఆదేశించారు. లబ్ధిదారుల్లో స్ఫూర్తి నింపాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, గృహ నిర్మాణశాఖ పిడి జె.ప్రసాద్, నియోజకవర్గ, మండల స్థాయి ప్రత్యేక అధికారులు, ఇంజినీర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హర్ ఘర్ తిరంగా..

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీయం పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు బాపట్లలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించామని మునిసిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్ తెలిపారు. 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా హర్ ఘర్ తిరంగ అవగాహన కార్యక్రమానికి శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం బాపట్ల పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్ వద్ద నుంచి హర్ ఘర్ తిరంగా యాత్రలో విద్యార్థులతో కలసి జిబిసి రోడ్ పాత బస్టాండ్, అంబేద్కర్ సర్కిల్, భావన్నారాయణ స్వామి గుడి మీదగా ఎమ్మార్వో ఆఫీస్ వరకు ఎన్.సి.సి విద్యార్థులు 50 అడుగులు జాతీయ జెండా జండాలు చేపట్టి నినాదాలు చేస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా అవగాహన ర్యాలీ నిర్వహించడం శుభపరిణామం అన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇళ్లపై, ప్రభుత్వ కార్యాలయాలపై, వాహనాలపై జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తిని చాటలన్నారు.దేశభక్తిని పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా యోజన లక్ష్యం అన్నారు. వందలాది సంవత్సరాలు బ్రిటీష్ పాలకుల చేతిలో బందీలుగా దుర్భర జీవితాన్ని కొనసాగించిన లక్షలాది మంది స్వాతంత్ర్య సమరయోధుల, అమరవీరుల బలిదానాల ఫలితంగా దేశంలో ప్రతీ ఒక్కరు స్వేచ్ఛ వాయువులు పీల్చుకో గలుగుతున్నారన్నారు. నాటి బ్రిటీష్ హయాంలో మువ్వన్నెల జెండా చేత బడితే కారాగాల్లో వేసి చిత్రహింసలకు గురిచేసే వారని, రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్య పతనానికి దేశభక్తి భావనే కారణమైందని అన్నారు. అంతటి మహోన్నత చరిత్ర కలిగిన మువ్వన్నెల జెండాను ప్రతీ ఒక్కరు తమ ఇళ్లపై, కార్యాలయాలపై, వాహనాలపై జెండా ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలని శాసన సభ్యులు పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో నాయకులు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది, మున్సిపల్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులకి ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ అహ్మద్ జానీ, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన శివన్నారాయణ, టిడిపి అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, ఆదే వంశీ,షాలెం, ఆంజనేష్ , పల్లం సరోజినీ, ఘూన్సీ, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం ఆధ్వర్యంలో ర్యాలీ

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణములో బిజెవైఎం అధ్యక్షులు అలపాటి సాయి చరణ్ ఆధ్వర్యంలో సాహితీ జూనియర్ కాలేజ్ విద్యార్థులతో కలసి తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్, రాష్ట్ర కిసాన్ మోర్చ కార్య వర్గ సభ్యులు పిడత ల రమేష్ రెడ్డి,జిల్లా ఓ బి సి ప్రధాన కార్యదర్శి బాదుల్లా, పట్టణ ఉపాధ్యక్షులు ఏం రమణ, నియోజక వర్గ స్ సి మోర్చ ఇంఛార్జి బండారి జయ ప్రసాద్,జిల్లా నాయకులు మారుతి ప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వరరావు, బి జె వై ఎం ఉపాధ్యక్షులు సంతోష్ కుమార్, గిద్దలూరు రూరల్ మండలం అధ్యక్షులు కె తిరు పాల్ రెడ్డి, జిల్లా ఓ బి సి కార్య వర్గ సభ్యులు వీర చక్రం పాల్గొనడం జరిగింది. జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ హర్ గర్ తిరంగా ర్యాలీ ముఖ్య ఉద్దేశ్యం ప్రజలలో జాతీయ భావం పెంపొందించడం అన్నారు.

తహసీల్దార్‌కు అభినందనలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలోని తహసీల్దార్ కార్యాలయంలో, నూతనంగా తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ఆవుల సురేష్‌ను మంగళ వారం దివ్యాంగుల విభాగం జిల్లా సెక్రెటరీ సుసుము బాలచంద్రుడు, దివ్యాంగుల విభాగం మండల కన్వీనర్ గొంగటి కరుణయ్యలు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. దివ్యాంగుల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిం చాలని తహసీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు.

ఎంపీడీవోగా సురేష్ బాధ్యతలు

విశాలాంధ్ర-పామూరు : మండల పరిషత్ నూతన అభివృద్ధి అధికారిగా బి.సురేష్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందించేందుకు కృషి చేస్తానని, అలాగే మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

సీసీ రోడ్లుకు రూ.5 కోట్లు

విశాలాంధ్ర-పామూరు : పట్టణ సుందరీకరణకు ఐదు కోట్ల రూపాయలతో సిమెంట్ రోడ్ల నిర్మాణమునకు ప్రతిపాదనలు పంపినట్లు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి తెలియచేసినందుకు పామూరు మాజీ సర్పంచ్ డివి మనోహర్ కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డిని కనిగిరిలో మనోహర్ మర్యాదపూర్వకముగా కలసి సిమెంట్ రోడ్ల ప్రతిపాదనలపై చర్చించారు. భూగర్భ డ్రైనేజ్‌తో సిసి రోడ్లు కు ప్రతిపాదనలు తయారు చేయించాలని కోరుతూ మనోహర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. అందుకు సానుకూలంగా ఉగ్ర నరసింహారెడ్డి స్పందించినట్లు మనోహర్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లు ఉప్పలపాటి హరిబాబు, ఇరి కోటిరెడ్డి, మైనార్టీ సెల్ నాయకులు షేక్ గౌస్ బాషాలు పాల్గొన్నారు.

పంచాయతీ సర్పంచులకు శిక్షణ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : పెద్ద దోర్నాల మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ సెక్రెటరీలు, గ్రేడ్ వన్ నుండి గ్రేడ్ 5 వరకు పంచాయతీ సర్పంచులకు మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నాసర్ రెడ్డి ఆధ్వర్యంలో మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు రోజు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాసర్ రెడ్డి, దోర్నాల పంచాయతీ కార్యదర్శి మోహన్ రావు, మరియు మండల స్థాయి అధికారులు, సెక్రెటరీలు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో రూ.2 కోట్లు గోల్ మాల్

- అన్ని గ్రామాల్లో అక్రమాలపై ఆడిట్ సిబ్బంది నివేదికలు
- కూలీలు మస్టర్లు కొలతల తేడాలు గుర్తించిన ఆడిట్ సిబ్బంది

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఉపాధి హామీ పథకం పనులలో చేపట్టిన 790 పనులు గాను 12 కోట్ల3 లక్షల44 వేల 983 రూపాయలు అందులో 2 కోట్ల 62 లక్షల5 వేల155రూపాయలు అక్రమాలు జరిగినట్లు ఆడిట్ సిబ్బంది గుర్తించారు. మంగళవారం నిర్వహించిన ప్రజా వేదికలో 2 కోట్ల 17 లక్షల 33 వేల 401 రూపాయల వసూలుకు జిల్లా అధికారులు ఆదేశించారు. ఆడిట్ సిబ్బంది గుర్తించిన అక్రమాలు ప్రధానంగా నాయుడుపాలె 013 లక్షల 60 వేల 951 రూ, రికవరీ 10 లక్షల 80 వేల 942, కెల్లంపల్లి 16 లక్షల 57 వేల 938 రూ, రికవరీ 8లక్షల 15 వేల 108 రూ, నూజిలపల్లి 15 లక్షల 87 వేల 259 రూ, రికవరీ 9లక్షల 1048 రూ, పోలవరం 5లక్షల 96 వేల 606 రూ, రికవరీ2లక్షల 87 వేల 964 రూ, సింగనపాలెం9లక్షల 57 వేల 371 రూ, రికవరీ 8లక్షల 76 వేల 19 రూ, జమ్మలమడక 4 లక్షల 95 వేల 589, రికవరీ4 లక్షల 31 వేల 194 రూ, శంకరాపురం9 లక్షల 23 వేల 742 రూ, రికవరీ9 లక్షల 23 వేల 742 రూ, ఈదర 11 లక్షల 38 వేల 659, రికవరీ 11 లక్షల 11 వేల 978 రూ, పులిపాడు 14 లక్షల 16వేల 868 రూ, రికవరీ 14 లక్షల 16వేల 868 రూ, పసుపుగల్లు 29 లక్షల 439 రూ, రికవరీ 28 లక్షల 97 వేల 264 రూ, పూరిమెట్ల 13 లక్షల 34 వేల 539 రూ, రికవరీ 13 లక్షల 34 వేల 539 రూ, ఉమామహేశ్వరపురం 6లక్షల 54 వేల 702 రూ, రికవరీ 5 లక్షల 83 వేల 942 రూ, ఉలగల్లు 1 లక్ష 43 వేల3 43 రూ, రికవరీ 55 వేల 626 రూ, తూర్పు కంభంపాడు3 లక్షల 27 వేల 114 రూ, రికవరీ 1లక్ష 32వేల666 రూ, మారెళ్ళ 16 లక్షల 34 వేల 917 రూ, రికవరీ 16 లక్షల 34 వేల917 రూ, భీమవరం 6లక్షల 25 వేల2రూ, రికవరీ 4లక్షల 5 వేల23 రూ, వేముల 26 లక్షల 93 వేల885 రూ, రికవరీ 22 లక్షల 97 వేల18 రూ, వేముల బండ1002 రూ రికవరీ1002 రూ, ముండ్లమూరు 48 లక్షల86 వేల588 రూ, రికవరీ 48 లక్షల 56వేల43 రూ, బొప్పుడు వారి పాలెం 7 లక్షల 73 వేల506 రూ, రికవరీ5 లక్షల 5వేల606 రూపాయలు మొత్తం అక్రమాలకు గుర్తించినది 2కోట్ల 62 లక్షల 5 వేల155 రూపాయలు, రికవరీ 2 కోట్ల 17 లక్షల 33 వేల401 రూపాయలను రికవరికి ఉపాధి హామీ సిబ్బంది నుండి అధికారులు ఆదేశించారు. నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్, బి.అర్జున్ రావు మాట్లాడుతూ అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ విజిలెన్స్ అధికారిని పి ఝాన్సీ రాణి, విజిలెన్స్ సూపర్నెంట్ పి వెంకటస్వామి, అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ జీవి వరప్రసాద్, ఎంపీడీవో ఆర్ జనార్ధన్, ఎస్ ఆర్ పి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వర్మీ కంపోస్టు తయారీ కేంద్రాన్ని సందర్శించిన సర్పంచులు

విశాలాంధ్ర-ముండ్లమూరు : చెత్త నుండి సంపద తయారీ చేయు కేంద్ర విధానంపై సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు క్లాప్ మిత్రులకు అవగాహన కల్పించారు. మండలంలోని పెద్ద ఉల్లగల్లు సమీపంలో గల మోడల్ సంపద కేంద్రాన్ని మంగళవారం వారు సందర్శించారు. పారిశుద్ధ్యం ఘన వ్యర్థాల నిర్వహణపై క్షేత్రస్థాయి పర్యటన చేశారు. అందులో భాగంగా గ్రామంలో పారిశుద్ధ్యము, ఘన వ్యర్థాల నిర్వహణ పరిశీలించారు. గ్రామంలో ఇంకా మెరుగుపరచుటకు చేపట్టవలసిన పనులు తెలుసుకోవడం, పారిశుద్ధ నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం గుర్తించడం, ఘన వ్యర్థాల నిర్వహణ పనితీరు తెలుసుకోవడం, తడి పొడి చెత్తను వేరువేరుగా చేసి ఎండబెట్టి వర్మి కంపోస్టు తయారు విధానం గురించి తెలుసుకున్నారు. తయారైన వర్మి కంపోస్టు ను మార్కెటింగ్ ఎలా చేయాలి అనే విధానం పై వివరించారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి శ్రీదేవి, సర్పంచులు జన మాల నాగేంద్రం పిచ్చయ్య, గజ్జల ఆదెమ్మ సుబ్బారెడ్డి, గొర్రె శ్రీదేవి రాముడు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

అధికారులను కలసిన 'పువ్వాడి'

విశాలాంధ్ర-పామూరు : నూతనముగా బాధ్యతలు స్వీకరించిన మండల స్థాయి అధికారులను మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు మంగళవారం మర్యాద పూర్వకముగా కలసి పుష్పగుచ్ఛం అందించి శాలవతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన బీవీ రమణ రావు, అలాగే మండల అభివృద్ధి అధికారిగా మంగళవారం బాధ్యతలు స్వీకరించిన బి.సురేష్‌లను కలిసి మండల సమస్యలను పరిష్కరించి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, మండల తెలుగు రైతు అధ్యక్షులు మస్సం రమణయ్య, మాజీ జెడ్పిటిసి హుస్సేన్ రావు యాదవ్, ఉప్పలపాటి హరిబాబు ఇరి కోటిరెడ్డి, షేక్ కాజా రహమతుల్లా, పాలపర్తి వెంకటేశ్వర్లు, నరసింగ సాంబయ్య, పువ్వాడి రామారావు, దేవరపు మాల్యాద్రి, పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగళూరు), తుమ్మ ఆంజనేయ రెడ్డి, నీరికట్టు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలు పరిష్కరించుకోండి

తహసీల్దార్ మామిళ్ళపల్లి శ్రావణ్ కుమార్

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండలంలో ఈ నెల 16వ తేదీ నుండి 30వ తేదీ వరకు షెడ్యూల్ ప్రకారం అన్ని గ్రామాలలో రెవిన్యూ సదస్సులని నిర్వహించాలని తాహసిల్దార్ మామిళ్ళపల్లి శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ వీఆర్వోలకి, విలేజ్ సర్వేయర్‌లకి, మండల సర్వేయర్లకి ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు జరుగుతాయని ఈ సదస్సులలో ప్రజలు విరివిరిగా పాల్గొని వారికి సంబంధించిన సమస్యలు ఏవైనా ఉంటే వినతి రూపంలో తెలియజేయాలన్నారు. సీసీకేసి కార్డుల్లో టార్గెట్ మేరకు పురోగతిని చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.మ

నరసింహా స్వామి భూముల కౌలుకు వేలం

విశాలాంధ్ర-సింగరాయకొండ : సింగరాయకొండ మండలంలోని పాత సింగరాయకొండలో వెలసియున్న వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆలయ భూము లను ఈనెల 17 ,19 తారీకుల్లో కౌలు వేలం పాట నిర్వ హించబడునని దేవస్థానం ఆలయ కార్యనిర్వాహణ అధికారి కృష్ణవేణి ఒక ప్రకటన విడుదల చేశారు. స్వామి భుక్తి ఆస్తుల వివరాలు తెలిపి కౌలుదారులను పాటకు రావాలని కోరారు కౌలు వేలంపూట దేవస్థానంలోనే జరుగునని తెలిపారు.

నిత్యవసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలులోని సుజాతనగర్ 10వ లైన్‌లో నివసిస్తున్న నాగేశ్వరరావు అనే వ్యక్తికి మేము సైతం ఆధ్వర్యంలో ఎస్ఎల్‌జి గ్రూప్ అధినేత మల్లిడి వీర రఘవరెడ్డి సహకారంతో నిత్యవసర సరుకులు ఇవ్వడం జరిగింది. మేము సైతం ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ నాగేశ్వరరావు అనే వ్యక్తికి నాలుగు సంవత్సరాల క్రితం పక్షవాతం వచ్చి ఇంట్లోనే ఉంటున్నాడు. అతని భార్య నాలుగు ఇళ్లల్లో పాచి పని చేస్తూ భర్తను చూసుకుంటూ జీవనం కొనసాగిస్తుంది. గవర్నమెంట్ ద్వారా వచ్చే పెన్షన్ మందులకే సరిపోతున్నాయి. తినడానికి కూడా ఒక్కొక్కసారి ఇబ్బంది పడుతున్నామని మా దృష్టికి రాగా మేము వెంటనే కొంతమంది దాతలను సంప్రదించగా బండారు వెంకటరమణ గారి ద్వారా రాజమండ్రి వాస్తవ్యులు ఎస్ఎల్‌జి గ్రూప్ అధినేత మల్లిడి వీర రాఘవరెడ్డి స్పందించి నిత్య అవసర సరుకులు మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ ఎల్ జి గ్రూప్ సభ్యులు జయరాం, కిశోర్, లెక్చరర్ రఘునాథ్, భూపతి రమేష్, యాదల సుధీర్, బైక్ మెకానిక్ శివ పాల్గొన్నారు.

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

యోగా టీచర్ బీఎస్ నారాయణరెడ్డి

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని తహసీల్దార్ ఆఫీస్ ఆవరణంలో ఉన్న విశ్రాంత ఎన్జీవో భవనమునందు ప్రపంచ యువజన దినోత్సవం సందర్భంగా సోమవారం రాత్రి ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘసేవకులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ప్రపంచ యువజన దినోత్సవాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గొటికి రవీంద్రారెడ్డి, రెడ్డి మల్లారెడ్డి, శివటీచర్, బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు పాల్గొని మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు చెడు వ్యసనాలకు అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. భవిష్యత్తులో యువత మంచి సమాజ సేవకులుగా ముందు ఉండాలని కోరారు. అప్పుడే ప్రపంచం దేశం కుటుంబం బాగుపడతాయన్నారు. స్వచ్ఛందంగా సేవ చేస్తున్నటువంటి సామాజిక కార్యకర్తలకు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కి భారతరత్న ఇవ్వాలనే ప్రచారంలో భాగంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటాలతో శాలువాతో ఘనంగా సత్కరించారు. దివ్య ఫ్లెక్సీ వ్యవస్థాపకులు డాక్టర్ లొక్కు శరత్ బాబు, సంజీవిని ఆశ్రమం వ్యవస్థాపకులు ఓ రాజశేఖర్, మేమున్నాం సేవా సమితి రక్తదాత చల్లా అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

పోస్టల్ సేవలపై అవగాహన కల్పించాలి

సూపరింటిండెంట్ వి.శ్రీనివాసులు

విశాలాంధ్ర-దొనకొండ: పోస్టల్ సేవలపై సిబ్బంది గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించాలంటూ పోస్టల్ శాఖ మార్కాపురం సూపరిండెంట్ వి.శ్రీనివాసులు తెలిపారు. స్థానిక హెడ్ పోస్టాఫీసులో ఆయన మంగళవారం సిబ్బందితో సమావేశమయ్యారు. పోస్టల్ శాఖలో అందిస్తున్న ప్రమాద బీమా, సుకన్య సమృద్ధి యోజన, ఆర్‌డీలు, టాటా, బజాజ్ ఇన్సూరెన్స్ వంటి పలు సేవలపై ప్రజలకు వివరించాలన్నారు. తద్వారా ఖాతాదారులు పెరిగి పోస్టల్ శాఖ అభివృద్ధికి కృషి చేయ వచ్చన్నారు. ఈ బాధ్యత సిబ్బంది అందరిపై ఉందని, పనిలో సమస్యలు ఏవైనా తమ దృష్టికి తీసుకురావాలని శ్రీనివాసులు సూచించారు. కార్య క్రమంలో పోస్ట్ మాస్టర్ హర్షద్‌ఖాన్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

విశాలాంధ్ర-దొనకొండ: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక జడ్‌పీ ఉన్నత పాఠశాల, శ్రీగౌతమీ డిగ్రీ కళాశాల విద్యార్థులకు మంగళవారం ఆటల పోటీలు నిర్వహించారు. జడ్‌పీలో వాలీబాల్, క్రికెట్ పోటీలను వ్యాయామ ఉపాధ్యాయులు కె.నరసింహారావు ఆడించారు. గౌతమీలో విద్యార్థులకు మ్యూజికల్ చైర్స్, లెమన్ అండ్ స్పూన్, పరుగు పందెం, కబడ్డి పోటీలు నిర్వహించినట్లు అడ్మిన్ నాని తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేయనున్నట్లు వారు తెలిపారు.

తహసీల్దార్‌ను కలిసిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-మర్రిపూడి : మండల తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జ్వాల నరసింహారావును మంగళవారం మర్రిపూడి మండలంలోని టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. దుశ్శా లువా కప్పి బొకే ఇచ్చి సన్మానించారు. మండల ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి సీనియర్ నాయకులు దాసరి వెంకటేశ్వర్లు టిడిపి సీనియర్ నాయకులు మంగమూరి నాగేశ్వరరావు అంకేపల్లి రమణారెడ్డి తదితరులు ఉన్నారు.

శిక్షణకు ప్రతి ఒక్కరూ హాజరు కావాలి

విశాలాంధ్ర-రాచర్ల : పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు మూడు రోజులపాటు జరిగే శిక్షణ తరగతులకు హాజరుకావాలని ఎంపీపీ షేక్ కాసింబి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు సర్పంచులకు ఏర్పాటుచేసిన శిక్షణ తరగతులకు ముఖ్యఅతిథిగా మాట్లాడారు. తొలుత బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించి శిక్షణ తరగతులను ప్రారంభించారు. సూపర్డెంట్ ఎస్ వెంకటరామిరెడ్డి సోమదేవపల్లె కాలువపల్లె రాచర్ల పాలకవీడు సర్పంచులు రమాదేవి నారాయణమ్మ సకినాల రాయలమ్మ లతీఫ్ పాల్గొన్నారు.

ఆక్రమణల చెరలో రాళ్లవాగు

- రోజు రోజుకు విస్తరిస్తున్న కబ్జా
- హెచ్చరిక బోర్డులూ పీకేస్తున్న దుండగులు
- టీటీడీ కళ్యాణ మండపం సమీపంలో అక్రమంగా బేస్మట్టాలు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం గ్రామానికి ఉత్తరం వైపు ఉన్న రాళ్లవాగుకు ఇరువైపుల ఉన్న వాగు పోరంబోకు ఆక్రమణకు గురవుతోంది. ఆ భూమిని కొంతమంది ఆక్రమించి యథేచ్ఛగా విక్రయాలు సైతం చేస్తున్నారు. మరి కొంత మంది ఆక్రమించి పక్కా భవనాలు నిర్మించేందుకు బేస్మట్టాలు వేశారు. మండలంలో ఎక్కడ ప్రభుత్వ భూమి కనిపించినా వీరు ఆక్రమించి పట్టాలు పొందడం, అనంతరం రాత్రికి రాత్రే నిర్మాణాలు చేపట్టడం రివాజుగా మారింది. ఆక్రమణలు జరిగిన ప్రాంతంలో రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినా, అవి అలంకారప్రాయంగా మిగులు తున్నాయి. కొన్ని రోజులకు ఆ బోర్డులను ఆక్రమ ణదారులు తొలగించి వేస్తున్నారు. ఇక కొంత మందైతే వీటిని మారు సర్వే నంబర్లతో రిజిస్ట్రేషన్లు సైతం చేస్తు న్నారు. యర్రగొండపాలెంలోని రాళ్లవాగు వెంబడి ఉన్న పట్టాభూముల సర్వే నంబర్లతో వాగు భూమిని రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. ఆ భూమిని అనువంశీకంగా చూపడం గమనార్హం. యర్రగొండపాలెం-గంజివారిపల్లె రోడ్డులోని చప్టా వద్ద నుంచి మురారి పల్లె పెద్దచెరువు వరకు నాలుగు సర్వే నెంబరులలో 77.31 ఎకరాల వాగుపోరంబోకు భూమి ఉంది. సర్వే నెంబరు 28/1లో 44.00 ఎకరాలు, సర్వేనెంబరు 587/2లో 22.04 ఎకరాలు, సర్వే నెంబరు 588/1లో 5.62, సర్వే నెంబరు 588/4లో 5.56 ఎకరాలు భూమి వాగు పోరంబోకుగా ఉంది. ప్రస్తుతం ఆక్రమణదారులు రాళ్ళవాగుకు ఇరువైపుల ఆక్రమించారు. దీంతో వాగు కుచించుకు పోయింది. మొత్తం 77.31 ఎకరా లకు కేవలం 30 ఎకరాలు మాత్రమే మిగిలి చిన్న కాలువగా వాగు కనిపిస్తోంది. ఇది చాలదన్నట్లు ఈ వాగు భూముల్లో గ్రావెల్ తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. కొత్తగా భవన నిర్మాణాలు చేపట్టే యజమానులు ప్రభుత్వం అనుమతి లేకుండా ఎక్కవేటర్లతో త్రవ్వి టాక్టర్లు ద్వారా గ్రావెల్ తరలిస్తున్నారు. వాగులో పెద్ద, పెద్ద గోతులు తవ్వారు. దీంతో వర్షంపడిన సమయంలో నీరు చేరడంతో ఆగోతుల్లో పశువులు పడిపోయి బయటికి రాలేక మృతి చెందుతున్నాయి. రాళ్లవాగు హద్దుభూములు క్రయ, విక్రయాలు జరిగి కొనుగోలు చేసిన వ్యక్తులు నష్టపోతున్నారు. పుల్లలచెరువు రోడ్డులో టీటీడీ కళ్యాణ మండపం సమీపంలో రాళ్లవాగు సరిహద్దు భూమిలో ఆక్రమణదారులు బేసీ మట్టాలు నిర్మించారు. రెవెన్యూ అధికారులు అక్కడ నిషేధం హెచ్చ రిక బోర్డులు 2022 మార్చిలో ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఆబోర్డులు సైతం అదృశ్యం కావడం గమనార్హం.

స్థానికుల ఫిర్యాదుతో :

స్థానికులు ఫిర్యాదు చేయడంతో 2022 ఏప్రిల్ నెలలో అప్పటిలో మార్కాపురం ఆర్డీవో ఆదేశాల మేరకు స్థానిక రెవిన్యూ అధికారులు సర్వే చేసి ఆక్రమణలు ఉన్నట్లు నిర్ధారించారు. ఈ ఆక్రమణలు తొలగించమని ఆర్డీవోశాలు ఇచ్చిన అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లేదు. దీంతో ఆక్రమణ తొల గింపులో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. రెవెన్యూ అధికారులు, పంచాయతీ అధికారులు ఒకరి మీద ఒకరు చెప్పుకుంటూ రెండు సంవత్స రాలుగా కాలం వెళ్లదీస్తున్నారు. కొత్త ప్రభుత్వంలో రాళ్ల వాగుకు ఇరు వైపులా ఉన్న ఆక్రమణలను అధికారులు తొలగిస్తారని యర్ర గొండపాలెం ప్రజలు ఎదురుచూస్తున్నారు.

16 నుంచి రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర-ముండ్లమూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మండలంలో ఈనెల 16-8-2024వ తేదీ నుండి సెప్టెంబర్ 30వ తేదీ వరకు మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని తహసీల్దార్ ఎల్ లక్ష్మీనారాయణ తెలిపారు. 16న శంకరాపురం, 17న పోలవరం, 19 పోలవరం, 20 అవిసెన వారి పాలెం, 21 వేంపాడు, 22 చింతలపూడి, 23 తమ్మలూరు, 24 ఉమా మహేశ్వరపురం, 27 పూరి మెట్ల, 28 భీమవరం, 29 ఈదర, బొప్పూడి వారి పాలెం, 30 కొమ్ము వరం, 31 కెల్లంపల్లి, 2- 9-2024 కెల్లంపల్లి, 3బట్లపల్లి, 4తూర్పు కంభంపాడు, 5నూజిల్లపల్లి,6 ముండ్లమూరు, 9 ముండ్లమూరు, 10 పసుపుగల్లు, 11 పసుపుగల్లు, 12 పెద్ద ఉల్లగల్లు, 13 చిన్నఉల్లగల్లు, 17 బసవాపురం, 18 మారెళ్ల, 19 పులిపాడు, 20 బృందావనం, 21 వేముల, 23 వేముల, 24 వేముల బండ, 25 జమ్మలమడక, 26 ఎన్ పి కండ్రిక, 27 సింగనపాలెం, 28 పెదరావిపాడు, 30నాయుడుపాలెం గ్రామాల్లో రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తారని తెలిపారు.

'ఆజాద్ కా అమృత్ మహోత్సవం'

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల గ్రంథాలయం నందు ఆజాద్ కా అమృత్ మహోత్సవ కార్యక్రమంను మంగళవారం గ్రంథ పాలకుడు డీ.వీ.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగానే హర్ ఘర్ తిరంగా ప్రతిజ్ఞ చేయించి, తదుపరి ర్యాలీ నిర్వహించడం జరిగినది. స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకోవాలని, తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి డివి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

కౌలు రైతులందరికి కార్డులు ఇవ్వాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామాలలో భూమిలేని కౌలు రైతులను అందరిని గుర్తించాలని తహసీల్దార్ ఎల్ లక్ష్మీనారాయణ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం కౌలు రైతులకు కార్డులపై వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో1241 మంది కౌలు రైతులను గుర్తించాలని ప్రతిపాదించగా ఇప్పటివరకు 70 శాతం మంది కౌలు రైతులను గుర్తించడం జరిగింది అన్నారు. ఇంకా 30 శాతం మంది కౌలు రైతులను గుర్తించాలని, గ్రామాల్లో భూమిలేని కౌ రైతులను గుర్తించి వారి కౌలు రైతు కార్డు అందజేయాలని సూచించారు. కౌలు రైతు కార్డు కొరకు భూమి యజమాని ధ్రువీకరించిన అంగీకార పత్రం అందజేయాలని తెలియజేశారు. కౌలు రైతులకు బ్యాంకు రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే రాయితీలు వస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ జి పుల్లారెడ్డి, ల్యాండ్ సర్వే డిప్యూటీ తహసీల్దార్ ఏ ప్రవంతి, ఆర్ ఐ కె.వి ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ పోగులు శేషగిరిరావు. జూనియర్ అసిస్టెంట్ కృష్ణ ప్రసాద్, వీఆర్వోలు విలేజ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే గ్రామసభలు

ప్రత్యేక అధికారి ఉదయ భాస్కర్

విశాలాంధ్ర-మర్రిపూడి : గ్రామాల్లో ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రామసభలను ఏర్పాటు చేసినట్లు మండల ప్రత్యేక అధికారి ఉదయ భాస్కర్ తెలిపారు. స్థానిక మర్రిపూడి వెలుగు కార్యాలయంలో ప్రత్యేక అధికారి ఉదయభాస్కర్ అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. మండలంలో ఆగస్టు నెల 16వ తేదీ నుండి సెప్టెంబర్ 30వ తేదీ వరకు రెవిన్యూ గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని ప్రత్యేక అధికారి తెలిపారు. ఉదయభాస్కర్ మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారం కోసం గ్రామసభలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సచివాలయం అధికారులు గ్రామ సభల సమయంలో సమగ్రమైన రికార్డులతో గ్రామ సభకు హాజరుకావాలని తెలిపారు, భూసమస్యలపై ప్రధానంగా గ్రామసభలు నిర్వహించటం జరుగుతుందన్నారు 22 (ఏ) యాక్ట్ ప్రకారం నిషేధిత భూములను గుర్తించడం జరిగిందని వాటి వివరాలను గ్రామసభల్లో ప్రజలకు తెలియపరచాలని కోరారు. ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు సహకరించాలన్నారు. ఈ గ్రామ సభలకు జిల్లా కలెక్టర్ ఏదో ఒక రోజు హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి గ్రామ సభకు ఉన్నత స్థాయి అధికారులు ఒకరు హాజరవుతారని గ్రామ స్థాయి అధికారులు ఏ ఒక్కరు కూడా గ్రామ సభకు గైర్హాజరు కాకూడదని తెలిపారు. వివాదాస్పద భూములను గుర్తించి సత్వరమే పరిష్కార మార్గం చూపాలన్నారు ప్రజలు సమస్యలపై ఇచ్చే అర్జీలకు ప్రతి ఒక్కరికి ఎండార్స్‌మెంట్ ఇవ్వాల్సిన బాధ్యత గ్రామస్థాయి అధికారులదే అన్నారు. ఈ గ్రామ సభలకు అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని కోరారు ఈకార్యక్రమంలో మండల తహసీల్దార్ జ్వాలా నరసింహారావు మాట్లాడుతూ ప్రధానంగా భూ సమస్యలపై గ్రామసభలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ భూపతి అన్ని గ్రామాల వీఆర్వోలు సర్వేయర్లు పాల్గొన్నారు.

ఉద్యోగులకు మధ్యంతర భృతి ప్రకటించాలి

విశాలాంధ్ర - చీరాల : ఉద్యోగ, ఉపాధ్యాయులకు మధ్యంతర భృతి (ఇంటీరియం రిలీఫ్) ప్రకటించాలని ఎస్టీయూ రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు వంక ప్రభాకరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండలంలోని పలు పాఠశాలల్లో ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ప్రభాకరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం చర్చించాలని, పీఆర్సీ బకాయిలు, ఏపీజీఎ ల్ఐసీ పేమెంట్లు, సరెండర్ లీవ్ బకాయిలు చెల్లించాలన్నారు. ప్రభుత్వ విద్యా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న 117జీవోరద్దు చేయా లని, ప్రతి సంవత్సరం లెసన్ ప్లాన్ రాసే విధానం లేకుండా చేయాలని, ఉన్నత పాఠశాలల్లో రెండు మీడియంలు కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చీరాల మండల బాధ్యులు ఏసురత్నం, సుబ్బారావు, వెంకటేశ్వర్లు, రాజ్‌కుమార్ పాండురంగారావు, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

రెవిన్యూ సదస్సులను సమన్వయంతో నిర్వహించాలి

– రేపల్లె ఆర్డీఓ హేలా షారోన్

విశాలాంధ్ర - రేపల్లె : ఈనెల 16వ తేదీ నుండి సెప్టెంబర్ 30వ తేదీ వరకు ప్రతి గ్రామంలోనూ జరిగే రెవెన్యూ సదస్సు లను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో నిర్వహించి విజయవంతం చేయాలని రేపల్లె రెవిన్యూ డివిజనల్ అధికారి బిఎస్ హేలా షారోన్ అన్నారు.మంగళవారం రేపల్లె ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో రెవెన్యూ సదస్సుల కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఆర్డీవో షారోన్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ ఉదయం, సాయంత్రం వేళలో రెవెన్యూ సదస్సులు, వాటితో పాటు భూ ఆక్రమణలు 22 ఏ.భూముల ఆక్రమణలతో పాటు అన్ని రెవెన్యూ సంబంధిత సమస్యలపై అర్జీలు స్వీకరిం చాలని, ప్రతి గ్రామంలో సదస్సుకు తాసిల్దార్‌తో పాటు ఏడుగురు అధికారులు హాజరై అర్జీలు స్వీకరణ, అర్జీలను ఆన్లైన్లో చేసి విచారణ తర్వాత పరిష్కారం చేయాలని అధికారులకు ఆర్డీఓ సూచించారు. ఇందుకు సంబంధించిన రెవెన్యూ సదస్సుల షెడ్యూలను ఆయా మండలాల తాసిల్దార్లు ప్రకటించారు. కార్యక్ర మంలో రెవెన్యూ స్టాంపులు రిజిస్ట్రేషన్లు, దేవాదాయ ధర్మాదాయ శాఖ, గ్రామ కార్యదర్శి, వీఆర్వోలు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సర్వేయర్లు పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నత స్థాయి

విశాలాంధ్ర - చీరాల : విద్య ద్వారానే ఉన్నత స్థాయికి ఎదగగలరని చీరాల శాఖ గ్రంథ పాలకురాలు దనమ్మ అన్నారు. మంగళవారం చీరాల శాఖ గ్రంథాలయంలో భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య, దేశనాయకులు వారి త్యాగా లను స్మరించుకుంటూ వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రంథాలయంలో విద్యార్థులచే హర్ ఘర్ తిరంగా ప్రతిజ్ఞ చేయించారు.గ్రంథ పాలకురాలు దనమ్మ మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో పుస్తక పఠనం మానేసి చరవాణికి బానిసలుగా విద్యార్థులు మారుతున్నారు. తల్లిదండ్రులు పిల్లలను పుస్తక పఠనం వైపు నడిపిం చాలని, పిల్లలకు సెల్ ఫోన్ ఇచ్చినప్పటికీ వారిని ఒక కంట కనిపెట్టాలన్నారు. అనంతరం ప్రకాశంజిల్లా గ్రంథాలయ సంస్థ ఒంగోలు సరఫరా చేసిన మూడవ తరగతి నుండి పదవ తరగతి పాఠ్యపుస్తకాలను, తిలకించి అనంతరం పట్టణంలో ర్యాలి నిర్వ హించారు. గర్ల్స్ హైస్కూల్ టీచర్లు ఎ.అమృత వాణి, ఎం.జ్యోతి, గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోగా లక్ష్మీదేవి

విశాలాంధ్ర - బల్లికురవ : సంతమాగులూరు మండల ప్రజాపరిషత్ నూతన ఎంపీడీవోగా మంగళవారం జి లక్ష్మీదేవి బాధ్యతలు చేపట్టారు.ఈమె కృష్ణాజిల్లా ఉయ్యూరు నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు.ఇప్పటివరకు ఇక్కడ ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహించిన కాశీయా బదిలీపై గుంటూరు వెళ్లారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ స్థానిక కార్యాలయంలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎవరికీ ఏ విధమైన సమస్య తలెత్తినా తన దృష్టికి తీసుకు రావచ్చన్నారు.

జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైన విద్యార్థులు

విశాలాంధ్ర - నిజాంపట్నం : రేపల్లెలో గత నెల జూలై 19, 20 తేదీలలో జరిగిన రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలలో నిజాంపట్నం బోధిధర్మ అకాడమీ క్రీడాకారులు కార్తికేయ, నాగ తనూష సబ్ జూనియర్ విభాగంలో స్వర్ణ పతకాలు సాధించారు. వారు ఈ నెల 16 నుండి 18 వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపిక య్యారు. కార్తికేయ నిజాంపట్నం జడ్పీ హై స్కూల్ లో 6వ తరగతి చదువుతు న్నాడు. కార్తికేయను మంగళవారం పాఠశాల ప్రధానో పాధ్యాయులు పి.శివన్నారాయణ, పీడీ కుటుంబరావు, ఎంఎస్ నాగలక్ష్మి, కోచ్ మాస్టర్ వెంకటేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. పోటీలో బంగారు పతకం సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

స్వాతంత్ర్య దినోత్సవ ముందస్తు వేడుకలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించామని దేనా బ్యాంక్ మేనేజర్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ ముందస్తు వేడుకలుకి జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ గుణ శీలా,మాజీ సైనిక సంక్షేమ జిల్లా సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావులు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. బాపట్ల పట్టణంలోని పటేల్‌నగర్‌లోని దేనా లీడ్‌బ్యాంకుల ఆధ్వర్యంలో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఫోటో ఎక్సిబిషన్ ఫోటో ఎక్సిబిషన్‌ను గుణశీల రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను అదేవిధంగా ప్రస్తుతం దేశం కోసం పోరాడుతున్న సైనికుల బలిదానాలను కూడా ప్రతి భారతీయుడు గుర్తుంచుకొని గౌరవించాలన్నారు. తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ ఎన్నో లక్షల మంది స్వాతంత్ర్య సమర యోధులు ప్రాణాలు అర్పిస్తే వచ్చిన స్వేచ్ఛను స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడి బాధ్యత అన్నారు.భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు ఈ వేడుకలు జరుగుతున్నాయని బ్యాంక్ అధికారులు తెలిపారు. వివిధ శాఖల బ్యాంక్ అధికారులు, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు అబ్దుల్ రజాక్, భక్కా రామకృష్ణా రెడ్డి, రుక్మాదర రావు, పసుపులేటి ప్రసాద్, పి.రాధాకృష్ణ మూర్తి, డి.వెంకటేశ్వర్లు, పీతసారథి, ఆడే కిషోర్, దేనా బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణంలోని జగనన్న కాలనిలోని ఒక ఇంటిపై పేకాట ఆడుచున్న నలుగురిని అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి రూ.1440లు స్వాధీన పరచుకున్నట్లు పట్టణ సీఐ మల్లికార్జునరావు తెలిపారు. అత్యంత విశ్వసనీయ సమాచారం మేరకు మేరకు వారి సిబ్బందితో కలిసి దాడి చేయగా పేకాటరాయుళ్లు పట్టుబడ్డారన్నారు. వారి పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచనున్నట్లు సీఐ తెలిపారు.

మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ర్యాలీ

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లెలోని ఏ.బి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ టీ.సి రవిచంద్రకుమార్ ఆధ్వర్యంలో ఎన్.సి.సీ విద్యార్థులు నిషా ముక్త భారత్ అభియాన్‌లో భాగంగా రేపల్లె మున్సి పాలిటీలోని ప్రధాన కూడళ్ళలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు.మత్తు పదార్థాల వినియోగం వలన తలెత్తే అనారోగ్య సమస్యలపై అవగాహన కల్గించారు. అనంతరం విద్యార్థులు మానవహారంగా ఏర్పడి పొగాకు, మత్తుపదార్థాలైన గంజాయి, సారాయి,కొకైన్ లను వినియోగిస్తే ఆరోగ్యానికి హాని కలుగుతుందని, ఆర్థికంగా కుటుంబాలు చితికి పోతాయని నినాదాలు చేశారు. ఎన్‌సీసీ కేర్ టేకర్ కె.బాలగురవయ్య, తెలుగు అధ్యాపకులు ఎం.భీమయ్య, హిస్టరీ విభాగాధిపతి డా.మండపాటి దాసు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ పంట నమోదు తప్పనిసరి

విశాలాంధ్ర - అద్దంకి : ప్రతి రైతు సాగుచేసిన పంటలకు ఈ పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. మంగళవారం మండలంలోని సింగరకొండ పాలెం గ్రామంలో రైతులు సాగుచేసిన మొక్కజొన్న పంటలో ఈ పంట నమోదు పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఏవో వెంకటకృష్ణ మాట్లాడుతూ ఈ పంట నమోదు చేయించుకున్న రైతులకు మాత్రమే పంటల భీమా పథకం గిట్టుబాటు ధరలు .వడ్డీ రాయితీ పంట నష్టపరిహారం. అన్నదాత సుఖీభవ వంటి పథకాలు వర్తిస్తాయని తెలిపారు. కౌలు రైతులు అందరూ తప్పనిసరిగా కౌలు గుర్తింపు కార్డులు తీసుకోవాలని వారు సాగు చేసిన పంట వారి పేరు పైనే నమోదు చేస్తామని తెలిపారు కౌలు రైతులకు కూడా పథకాలు వర్తిస్తా యని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ కోటేశ్వరరావు గ్రామ వ్యవసాయ సహాయకులు తూమాటి సాయిబాబు రైతులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : గ్రామాలను ప్రతి రోజు పరిశుభ్రంగా ఉంచుకుందామని ఎంపీడీవో పర్రె విజయ్‌శేఖర్ తెలిపారు. పారిశుద్ధ్యం పై శిక్షణా తరగతుల కార్యక్రమంలో భాగముగా బాపట్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో మంగళవారం బాపట్ల ఎంపిడిఓ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శు లకు, క్లాప్ మిత్ర లకి శిక్షణ కార్యక్రమం నిర్వహించి గ్రామ పంచాయతీ వ్యవస్థ, వీధి,లైట్లు, పారిశుద్ధ్యం, గ్రామాల్లో తాగునీరు గురించి ఎంపిడిఓ వివరించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల మండలం ఎంపీపీ హరిబాబు, బాపట్ల మండల ఈఓఆర్‌డి గ్రామ సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది, క్లాప్ మిత్రాలు పాల్గొన్నారు.

ఆగస్టు 15న జంతువధ నిషేధం

విశాలాంధ్ర - రేపల్లె : ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రేపల్లె పట్టణంలో మాంసము,చేపలు విక్రయముల దుకాణదారులు జంతువు వధ నిషేధించడమైనదని మున్సిపల్ కమిషనర్ బివిఎస్ ఆర్. శేషాద్రి తెలిపారు. పట్టణంలో గల అన్ని మటన్,చికెన్ దుకాణా ములు గురువారం మూసి వేయవలసింది గా రెస్టారెంట్ల యాజమాన్యం నాన్ వెజ్ వినియోగించరాదని మున్సిపల్ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.అట్లు కానీ ఎడల ఎవరైనా మటన్, చికెన్ విక్రతలు జంతు వద చేసినట్లు సమాచారం మున్సిపల్ సిబ్బందికి గాని, అధికారులు గానీ తెలిసినట్లైయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వం వారు జారీ చేసిన ఆదేశాలను స్వాతంత్ర దినోత్సవం రోజున తప్పక పాటించాలని హోటల్ యజమానులకు, కర్రీ పాయింట్ వ్యాపారస్తులకు, మటన్, చికెన్ దుకాణదారులకు కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

16 నుంచి రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర - బల్లికురవ : సంతమాగులూరు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఈ నెల 16వ తేదీ నుంచి గ్రామ పంచాయతీలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ కే రవిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. 16న కామేపల్లి 22న వెల్లలచెరువు 24న అడవిపాలెం 27న కొమ్మలపాడు 29న మక్కినవారిపాలెం సెప్టెంబర్ 3న సంతమాగులూరు 5న పాతమాగులూరు 6న పుట్టవారిపాలెం 10న మిన్నికల్లు 12న తంగెడమల్లి 13న చవిటిపాలెం 17న గురిజేపల్లి 19న కొప్పరం 20న పత్తేపురం 21న బండివారిపాలెం 23న సజ్జాపురం 24న కుందుర్తి 25న మామిళ్ళపల్లి 26న పరిటాలవారిపాలెం 27న ఏల్చూరు ఆయా గ్రామాల్లో రెవిన్యూ సభలు నిర్వహించి మండల స్థాయిలో వచ్చే ఫిర్యాదులను అక్కడికక్కడే పరిష్కరించడంతో పాటు వాస్తవ పరిస్థితిని ఫిర్యాదులను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.ఈ రెవిన్యూ సదస్సులకు 14 మందితో కూడిన బృందం ఈ రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తారని ఆయన తెలిపారు.

పారిశుధ్య నిర్వహణపై శిక్షణ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పారిశుధ్యం నిర్వహణపై శిక్షణా తరగతుల కార్యక్ర మంలో భాగముగా బాపట్ల మండలంలోని బేతపూడి గ్రామ పంచాయతీ ఎస్‌డబ్ల్యుపిసి షెడ్డులో గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు, క్లాప్ మిత్రలకు శిక్షణ కార్యక్రమాని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐటిసి ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి హాజరై తడి పొడి చెత్తల విధానాన్ని ఆపరేషన్ జీరో వేస్టేజ్ గురించి వివరించారు. ఉబర్రైజేషన్, నాడెప్ విధానం,బెడ్ ప్రిపరేషన్ విధానం, వర్మీకం పోస్టు తయారీ, లాభాలు , మార్కెటింగ్, టెర్రస్ గార్డెనింగ్, నాచురల్ ఫార్మింగ్ అనుసంధానం, వర్మీపోషకాలు గురించి పంచాయితీ అధికారులకి తెలిపారు. బాపట్ల మండల ఈపీఓఆర్డి శరత్‌బాబు, గ్రామ సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది క్లాప్ మిత్రాలు పాల్గొన్నారు.

కుట్టు మిషన్ వితరణ

విశాలాంధ్ర - అద్దంకి : రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో రోటరీ పూర్వ అసిస్టెంట్ గవర్నర్ రొటేరియన్ అద్దంకి లేవీ ప్రసాద్ పుట్టిన రోజు సందర్భంగా వారి సౌజన్యంతో మంగళవారం పట్టణంలోని రామ్‌నగర్‌కి చెందిన నిరుపేద మహిళ పూడ్ల కోటేశ్వరమ్మకు కుట్టు మిషన్ వితరణ గావించారు. తమ కుటుంబ పోషణకు ఈ కుట్టు మిషన్ బాగా ఉపయోగపడు తుందని సహాయం చేసిన దాత లేవీ ప్రసాద్ గారికి రోటరీ సంస్థకు కోటేశ్వ రమ్మ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య. రోటరీ సభ్యులు అలహరి ప్రసాద్ పుట్టం రాజు శ్రీరామచంద్రమూర్తి. గాడేపల్లి దివాకర దత్తు పువ్వాడ రామ కోటేశ్వరరావు సంక సుబ్రహ్మణ్యం కొల్లా భువనేశ్వరి పసుపులేటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు పెన్షనర్లకు మెరుగైన సేవలు

రేపల్లె సబ్ ట్రెజరీ అధికారి మల్లికార్జునరావు

విశాలాంధ్ర -రేపల్లె : రేపల్లె ప్రాంత ఉద్యోగస్తులు, విశ్రాంత ఉద్యోగస్తులు, పెన్షనర్లు లకు రేపల్లె సబ్ ట్రెజరీ ద్వారా మెరుగైన సేవలు అందిస్తున్నట్లు రేపల్లె సబ్ ట్రెజరీ అధికారి ఎస్.మల్లికార్జున రావు తెలిపారు. మంగళవారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రేపల్లె ట్రెజరీ పరిధిలో 1550 మంది పెన్షనర్లు ఉన్నారని, వీరికి ప్రతినెల 6 కోట్ల 20 లక్షల రూపాయలు బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు, అదేవిధంగా 3122 మంది ఉద్యోగస్తులకు 20 కోట్ల రూపాయలు ప్రతినెల బ్యాంక్ ఖాతాలో ట్రెజరీ ద్వారా జమ చేయడం జరుగుతుందని తెలిపారు. పెన్షన్ అందుకుంటున్న వారిలో మరణిస్తే మట్టి ఖర్చులు కింద 25 వేల రూపాయలు అందజేయడం జరుగుతున్నదని ఆయన తెలిపారు. తమ కార్యాలయంలో వివిధ విభాగాల్లో 8 మంది సిబ్బంది పనిచేస్తున్నారని వివరించారు. ట్రెజరీ ద్వారా మరిన్ని మెరుగైన సేవలు ఉద్యోగులకు, పెన్షనర్లకు అందించే విధంగా చర్యలు తీసు కుంటున్నట్లు మల్లికార్జునరావు తెలిపారు. ప్రతి సంవత్సరం పెన్షనర్లు సకాలంలో లైఫ్ సర్టిఫికెట్లు అందజేయాలని ఎస్‌టీఓ మల్లికార్జునరావు తెలిపారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన ఉండాలి

విశాలాంధ్ర - రేపల్లె : విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు సుప్రీంకోర్టు హైకోర్టు అమలు చేస్తున్న చట్టాలు పట్ల అవగాహన కలిగి ఉండాలని రేపల్లె మండల పారా లీగల్ వాలంటీర్లు సిహెచ్ నాగమల్లేశ్వరరావు, ఆర్ శ్రీనివాస రావు, సయ్యద్ తాహిర్ అహ్మద్, న్యాయవాది జి.కుమార్ బాబులు అన్నారు. పట్టణంలోని బీసీ బాలికల హాస్టల్లో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమం జరిగింది. విద్యార్థులకు మారిన చట్టాలు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రేపల్లె మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ ఉచిత న్యాయ విజ్ఞాన శిబిరం హాస్టల్ వార్డెన్ నిర్మల, విద్యార్థులు, కోర్టు అధికారి ఆచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైని కలిసిన పాత్రికేయులు

విశాలాంధ్ర - బల్లికురవ : బల్లికురవ మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన జీవి చౌదరిని మంగళవారం మండల పాత్రికేయులు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎస్సై కి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో నెలకొన్న సమస్యలను, సమస్యాత్మక గ్రామాలు,గ్రానైట్ క్వారీలు,ఫ్యాక్టరీలు తదితర విషయాలను విలేకరులను అడిగి తెలుసుకున్నారు.శాంతిభద్రతల పర్యవేక్షణలో,ప్రజా సమస్యల పరిష్కరించడంలో తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అందుకు ప్రజల సహకారంతో పాటు పాత్రికేయులు సహకారం కూడా అందించాలని ఆయన కోరారు. మండల పాత్రికేయులు పాల్గొన్నారు.

మహిళా చైతన్య దీప్తి కనుపర్తి

విశాలాంధ్ర - బాపట్ల : మహిళలలో చైతన్యాన్ని రగిల్చి, వారిని స్వాతంత్రోద్యమంలో భాగస్వాములుగా కనుపర్తి వరలక్ష్మమ్మ చేశారని ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి పీసీ సాయిబాబు తెలిపారు. కనుపర్తి వరలక్ష్మమ్మ 46 వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో శీలంవారి పాలెంలో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ శిష్యురాలిగా జీవితాంతం నేత చీరలే ధరించారన్నారు. మహిళల చేత రాట్నలక్ష్మీ వ్రతాలు చేయించి, వారి చేత నూలు వడికించారన్నారు. ఓటు పురాణం రచించి, స్త్రీలందరూ ఎన్నికలలో ఓటు చేయాలని పిలుపునిచ్చారని తెలిపారు. స్త్రీ హితైషిణీ మండలిని స్థాపించి స్త్రీల కోసం విద్యాలయాన్ని, గ్రంథాలయాన్ని నిర్వహించారు. ఆమె తన జీవితాంతం స్త్రీల అభ్యున్నతికి పాటుపడ్డారు. ఈ కార్యక్రమంలో పోరం కార్యదర్శి డాక్టర్ పి సి, సాయిబాబు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి సుబ్బారావు, అధ్యాపకులు నాగమల్లేశ్వర రావు, శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

యోగాలో విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక

విశాలాంధ్ర-చీరాల : యోగ పోటీలలో రాష్ట్ర స్థాయిలో పోటీ లలో గెలుపొంది చదివిన పాఠశాలకు తల్లిదండ్రులు చీరాల ప్రాం తానికి మంచి పేరు తేవాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అన్నారు. మంగళవారం చీరాల బాష్యం, నారాయణ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి యోగ పోటీలలో విజయం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హులయ్యి 14, 15వ తేదిలలో వైజాగ్ యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరగబోవు పోటీలలో వైజాగ్ వెళ్తున్న విద్యార్థులను జిల్లా ఎస్పీ తుషార్ డూడి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చదువులతో పాటు ఆటలలో కూడా రాణించాలని చదువు మెదడుకు వ్యాయమమైతే ఆటలు శరీరానికి వ్యాయామం అన్నారు. విద్యార్థులను ఆటలలో కూడా రాణించేలా ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు.

ముగిసిన జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర - బాపట్ల : శ్రీ శంకర విద్యాలయ వ్యవస్థాపకులు బ్రహ్మానంద తీర్థ స్వామి వారి 145వ జయంతి ఉత్సవాలు శంకర విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ప్రతి దినము ఉదయం గోపూజ, ఏకాదశ రుద్రాభిషేకం, హోమములు, సాయంత్రం భక్తి సంగీత కార్యక్రములు విష్ణు సహస్ర నామ పారాయణము నిర్వహించారు. ముగింపు సమావేశంలో రాష్ట్రంలోని అన్ని ప్రదేశముల నుండి వేద పండితులు పాల్గొని 4 వేదములు పారాయణం చేశారు. ఈ సమావేశంలో సుమారు 40 మంది వేద పండితులు, వేద పాఠ శాల విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు. వేద సదస్సుకు కపిలవాయి రామశాస్త్రి అధ్యక్షత వహించారు. గుళ్లపల్లి చిన ఆంజనేయ ఘనపాటి తిరుమల తిరుపతి దేవస్థాన పర్యవేక్షకులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో శంకర విద్యాలయ యాజమాన్య సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఐ రామ నాయక్‌కు వీడ్కోలు పలికిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

విశాలాంధ్ర-పామూరు : సీఐ రామనాయక్ గుంటూరు జిల్లాకు బదిలీ అయ్యారు. మంగళవారం సాయంత్రం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి సర్కిల్ కార్యాలయానికి వెళ్లి సీఐ రామ నాయక్‌కు పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విధి నిర్వహణలో ఉద్యోగ ధర్మాన్ని నిజాయితీగా నిర్వర్తించిన ఉద్యోగులందరికీ ఎక్కడికి బదిలీపై వెళ్లినా ప్రజలనుండి ఆదరాభి మానాలు లభిస్తాయన్నారు. 2024 ఎన్నికల సమయములో ఎలాంటి రాజకీయ ఒత్తిడికి లొంగకుండా నిష్పక్ష పాతంగా వ్యవహరించారని కొని యాడారు. సీఐ రామ నాయక్‌ను కలిసిన వారిలో మాజీ సర్పంచ్ డివి మనోహర్ యారవ శ్రీనివాసులు, ఉప్పల పాటి హరి బాబు, షేక్ గౌస్ బాషా, ఇరి కోటిరెడ్డి, పాలపర్తి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

జాతీయ జెండాతో విద్యార్థుల ర్యాలీ

విశాలాంధ్ర-టంగుటూరు : శాఖా గ్రంధాలయం టంగుటూరు ఆధ్వర్యంలో టంగుటూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు త్రివర్ణ పతాకాలతో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. శాఖా గ్రంధాలయం నిర్వాహకులు, గుమ్మడి వర్ధన్ రాజు స్థానిక గ్రంథాలయంలో జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య, బళ్లారి రాఘవ చిత్రపటాలకు విద్యార్థులతో కలిసి నివాళులు అర్పిం చారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండాతో టంగుటూరులో ర్యాలీ నిర్వహించారు.

తడి పొడి చెత్తపై సంపద

విశాలాంధ్ర - యద్దనపూడి : తడి పొడి చెత్త ద్వారా సంపద సృష్టించ వచ్చని సిహెచ్ శ్రీనివాసరావు అన్నారు. మండలం లోని గన్నవరం గ్రామం నందు రిఫ్రెష్ శిక్షణ కార్యక్రమం లో భాగంగా రెండవరోజు గ్రామంలో ఎస్ ఎస్ డబ్ల్యు పిసి షెడ్ ను అధికారులు పరిశీలించారు. మండలం లో ఉన్న క్లాప్ మిత్రాలు అందరికీ ఎస్ డబ్ల్యుపీసీ షెడ్ నిర్వహణ, తడి చెత్త, పొడి చెత్త సెగ్రిగేషన్, వానపాములు ద్వారా ఎరువు తయారు చేయుట, తడి చెత్త పొడి చెత్త అమ్మకాలు ద్వారా వచ్చు లాభాలు, చెత్త నుండి సంపద తయారీ చేయుట, వంటి వాటిపై పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం సెక్రటరీ ప్రభాకర్ రావు పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది సోమేపల్లి బాబు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తల్లికి ఒక మొక్క నాటే కార్యక్రమం

విశాలాంధ్ర - రేపల్లె : తల్లికి ఒక మొక్క నాటే కార్యక్రమంలో భాగంగా మంగళవారం కొత్తపాలెం శివాలయం ఆలయ ప్రాంగణంలో మారేడు మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు విశ్వనాథపల్లి వెంకటేశ్వరరావు(బాబు) సభ్యులు కొక్కిలిగడ్డ బాలచంద్రరావు, కొక్కిలిగడ్డ శ్రీనివాసరావు, చెన్ను బాలకృష్ణ, కొక్కిలిగడ్డ వీర రాఘవయ్య, విశ్వనాథపల్లి అరుణ, శ్రీనివాసరావు, చిప్పల వెంకటేశ్వరరావు, మోపిదేవి గంగా ధర్ రావు, ఆలయ పూజారి సైకం ఓంకారం, పాల్గొన్నారు.

బాల సదనమును సందర్శించిన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి

విశాలాంధ్ర-గిద్దలూరు : ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఒంగోలు వారి ఆదేశ ముల మేరకు మండల న్యాయ సేవాధికారి సంస్థ గిద్దలూరు వారి ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ జూని యర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్ పట్టణంలోని పిఆర్ కాలనీ నందు గల బాలసదనమును సందర్శిం చడం జరిగి నది. 14 మంది బాల బాలికలు అందులో నివసిస్తున్నారు. వారికి క్రమశిక్షణ గురించి గుడ్ బ్యాడ్ టచ్ గురించి సమాజంలోని దుర్బలత్వాన్ని గురించి వివరిం చడం జరిగినది. రాజ్యాంగం ప్రకారం అందరికీ సమాన హక్కులు ఉన్నాయని 14 సంవత్సరము లోపు పిల్లలందరూ తప్పని సరిగా చదువుకోవాలని తెలియజేశారు. అలాగే విద్యా హక్కు చట్టం గురించి తెలియజేశారు. లీగల్ సర్వీసెస్ అథారిటీ గురించి తెలియ జేశారు. వంట మనిషి వి పార్వతి బాయి హౌస్ కీపర్ వై సుబ్బరత్నమ్మ మరియు డి అనంతలక్ష్మి హెల్పర్, ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న 14 మంది బాల బాలికలు పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర-టంగుటూరు : అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని టంగుటూరు పోలీసులు మంగళ వారం అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం అనంతవరం గ్రామానికి చెందిన కస్తుర్తి అంజయ్య అనే వ్యక్తి 10 మద్యం సీసాలు కలిగి ఉన్నాడని సమాచారంతో అతనిని మంగళవారం పోలేరమ్మ గుడి వద్ద అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. ఈ సందర్భ ంగా టంగుటూరి ఎస్సై పున్నారావు మాట్లాడుతూ అక్రమ మద్యం కలిగి ఉన్న వ్యక్తిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు. అక్రమ మద్యం జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠినంగా వ్యవ హరిస్తామని హెచ్చరించారు.

అవయవ దానం ముఖ్యమైనది

విశాలాంధ్ర-బాపట్ల : ప్రపంచ అవయవ దాన దినోత్సవను పురస్కరించుకొని బాపట్ల కొత్త బస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ఇకో హౌస్‌లో రక్తదాన, అవ యవ దాన శరీర దాన శిబిరం మంగళవారం నిర్వహించారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, రెడ్ క్రాస్ సంయుక్తంగా ఈ కార్యక్రమన్న నిర్వహించాయి. ఉదయం రక్తదానంతో ప్రారంభమై సాయంత్రం వరకు అవ యవదానం, శరీర దానం రిజిస్ట్రేషన్‌లతో కొనసాగింది. రక్త దానం 16 మంది, అవయవ దానం 50 మంది పేర్లు నమోదు చేసుకున్నా రని నిర్వా హకులు తెలిపారు. అనంతరం జరిగిన సభలో ముఖ్యఅతిథిగా మెడి కల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ విజయమ్మ మాట్లాడుతూ అవయవ దాన ఆవశ్య కతను వివరించారు. డాక్టర్ శరత్ బోసు మాట్లాడుతూ మానవత స్వచ్ఛంద సేవ సంస్థ ఇంకా ముందు ముందు ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తా మని తెలి పారు. డాక్టర్ హక్, బిఎస్.నారాయణ బట్ విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ సిహె చ్ సత్యనారాయణ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

రిప్రజెంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రాం

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ సెక్రటరీలు మరియు గ్రేడ్ వన్ నుండి గ్రేడ్ 5 వరకు పంచాయతీ సర్పంచు లకు మంగళవారం చీమకుర్తి మండల పరిషత్ కార్యాల యంలో మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా రెండో రోజు శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. రెండవ రోజు మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియు కోర్సు డైరెక్టర్ కె.రాఘవేంద్ర కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ విధులు నిర్వహణ, పారిశుధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, గ్రామ కార్యదర్శులు సర్పంచులకు మరియు క్లాప్ మిత్రలను చీమకుర్తి మండలం లోని నాయుడు పాలెం గ్రామంలో ఉన్న కంపోస్ట్ కేంద్రానికి తీసుకు పోయి చెత్త సేకరణ పొడి చెత్త సేకరణ కంపోస్టు తయారీ అమ్మకం పై శిక్షణ ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా క్లాప్ మిత్రాలకు తెలియ జేయడం జరిగింది. గ్రామ అభివృద్ధి ప్రణా ళికలు జిపిడిపి ప్రణాళికలు అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి సి.హెచ్. శ్రీని వాసులు మండల స్థాయి అధికారులు, సెక్రట రీలు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా విద్యార్థుల హర్‌ఘర్ తిరంగా అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-తర్లుపాడు : మండలంలోని కలుజువ్వలపాడు పంచాయతీలో గల లింగారెడ్డి కాలనీలో ఉన్న మండల ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయుడు ఎస్ కె మౌలాలి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగాఅవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని విద్యార్థుల తో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ భారతదేశానికి స్వాతంత్రం ఎలా వచ్చిందో, గతంలో స్వాతంత్రం కోసం మహా నాయకులందరూ ఎలా పోరాడి, ఉద్యమాలు చేశారో పురవీధులలోని కూడలి లోని ప్రజలకు అవగాహన పరిచారు. ప్రతి ఒక్కరి ఇంటి పై జాతీయ జెండా రెపరెప లాడాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరిలో దేశభక్తి, జాతీయతా భావం పుష్కలంగా ఉండాలన్నారు. నాటి నాయ కులను స్ఫూర్తిగా తీసుకొని దేశ భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఉపాధ్యాయుడు షేక్ షేక్షావలి, విద్యార్థులు పాల్గొన్నారు.

16 నుంచి రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర-పీసీపల్లి : ఈ నెల 16 నుండి జరిగే రెవెన్యూ సదస్సులను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ సిహెచ్ ఉష తెలిపారు. మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సదస్సుల పై మండల అధికారులు గ్రామాల నాయకులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులు పారదర్శకంగా నిర్వహిం చాలని అధికారులకు సూచించారు. మీమీ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించే టప్పుడు భూ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి వినతి పత్రాల రూపంలో తెలియజే యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి కౌలు కార్డులు

విశాలాంధ్ర-బేస్తవారిపేట : అర్హులైన ప్రతి ఒక్కరికి కౌలు కార్డులు అందించడం జరుగు తుందని ఇంచార్జి తహశీల్దార్ షేక్ పర్వీన్ అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం కౌలు కార్డులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో గిద్దలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్, వ్యవసాయాధికారి జక్కం మెర్సీ, టెక్నికల్ ఏవో మహబూబ్ బాషా, గ్రామ రెవెన్యూ అధికారులు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

శాంతిభద్రతలపై ప్రత్యేక నిఘా

విశాలాంధ్ర - బల్లికురవ : గ్రామాలలో శాంతిభద్రతలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయనున్నట్లు, ప్రజ లను ఎలాంటి అసౌకర్యాలు గురిచేసిన శాంతిభద్రతలకు విఘాతకం కలిగించిన ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఎస్సై జీవి చౌదరి అన్నారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై మంగళ వారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సంద ర్భంగా ఎస్సై మాట్లాడుతూ దొంగతనాల నియంత్రించే దృష్ట్యా రాత్రివేళ పోలీస్ గస్తీ ముమ్మరం చేస్తామన్నారు.గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. గ్రామాలలో పేకాట,కోడి పందాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.బల్లికురవ నాలుగు రోడ్ల కూడలిలో త్వరలోనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని నేరాల నియంత్రణలో నిఘా నేత్రం ప్రాధాన్యత అధికంగా ఉంటుందన్నారు.దేవాలయాల్లో విలువైన వస్తువులు ఉంచరాదన్నారు.గ్రామాల్లో ప్రజలంతా కక్షలు కార్పణ్యాలు వీడి సుఖశాంతులతో కలిసిమెలిసిగా జీవించాలన్నారు.

పింగళి వెంకయ్యను స్మరించుకున్న గ్రంథాలయం శాఖ

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక గ్రంథాలయ శాఖ నందు మంగళవారం ఈ నెల పంద్రాగస్టు జరుగు భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ జెండా రూపకర్త స్వర్గీయ పింగళి వెంకయ్యని స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం గ్రంథ పాలకులు ఎల్ సుమతి అధ్యక్షతన జరిగింది. మొదటిగా పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం హర్ ఘర్ తిరంగా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది మరియు పాఠకులు పాల్గొన్నారు.

డయేరియా నివారణపై అవగాహన

విశాలాంధ్ర-నూజెండ్ల: మండలంలో వి-అప్పాపురం గ్రామ పంచాయతీ లోని ఎస్సీ కాలనీ నందు గల ఎంపీపీ పాఠశాలలో స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య ఆధ్వర్యంలో డయేరియా నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. సిహెచ్ఓ ద్రోణాదుల మనోహర్ జోషి ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతిలోనే ఉందని విద్యార్థులకు తెలిపారు. ప్రతిరోజు భోజనానికి ముందు చేతులను శుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలని సూచిం చారు. ఇంటి శుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పద్మ, ఉపాధ్యాయులు షేక్ ఎన్.రసూల్, ఆశా కార్యకర్త సలోమీ, విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీలపై జగన్‌ది కపట ప్రేమ

విశాలాంధ్ర-చిలకలూరిపేట: బీసీలపై జగన్ ది కపట ప్రేమని, బీసీలపై ప్రేమను జగన్ ప్రచారానికే పరిమితం చేస్తే, కూటమి ప్రభుత్వం బీసీల అభ్యున్నతికి పలు పథ కాలు చేపట్టనున్నదని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. మంగళవారం ఆయ న కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ బీసీలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేలా... సొంత కాళ్లపై నిలబడేలా కూటమి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నదని వెల్లడించారు. .మాట్లాడితే నా బీసీలు అంటూ ఊదరగొట్టే జగన్.. ఆ వర్గాలకు చేసిందేమీ లేదని బాలాజి విమర్శించారు.

రైతులకు శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-చిలకలూరిపేట: రైతులు యాజమాన్య పద్ధతులు పాటిస్తేనే వ్యవసాయం లాభసాటిగా ఉంటుందని జిల్లా వనరుల కేంద్రం డీడీఏ ఎం.శివకుమారి అన్నారు. చిలకలూరిపేట మండలం గోపాళంవారి పాలెంలో జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యం లో రైతులకు మంగళవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలన్నారు. ప్రస్తుతం ఖరీఫ్‌లో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రైతులు అవసరం మేరకే ఎరువులు, పురుగు మందులు వాడుకోవాల న్నారు. డీఆర్సీ ఏవో ప్రవీణ్ మాట్లాడుతూ భూసార పరీక్షలు ఆధారంగా ఎరువులు వినియోగించాలని రైతులకు సూచించారు. రైతులు తదితరులు పాల్గొన్నారు.

పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలి

- జిల్లా ఎస్పీ తుషార్ డూడి

విశాలాంధ్ర - బాపట్ల : పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలని, నేరాలను కట్టడి చెయ్యడానికి ప్రతిరోజు సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీసు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎస్పీ ఆకస్మి కంగా సంతమాగులూరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి,క్రైమ్ రికార్డ్‌లను తనిఖీ చేశారు. స్టేషన్ పరిధిలో ఎక్కువగా జరిగే నేరాల గురించి వాటి దర్యాప్తును ఏ విధంగా నిర్వహిస్తున్నారనే విషయాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బందితో వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరితో మాట్లాడి వారు నిర్వహిస్తున్న విధులు, శాఖపరంగా ఉన్న సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. ఎస్పీ మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీ సింగ్ సమర్థవంతంగా అమలు చేస్తూ పోలీస్ స్టేషన్‌కి వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వక ంగా వ్యవహరించాల న్నారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా ప్రజలకు సైబర్ నేరాల గురించి, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల కలిగే ఉపయోగం గురించి,రోడ్డు భద్రతా నియమాల గురించి,హెల్మెట్ యొక్క ఆవశ్యకత గురించి అవగాహన కల్పించాలన్నారు. సంత మాగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నామ్ హైవే,నరసరావుపేట - వినుకొండ ప్రధాన రహదారి ఉన్నందున రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా చోటుచేసుకునే అవకాశం ఉంటుందని నియంత్రించ దానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అసాంఘిక కార్యకలాపా లను కట్టడి చేయడానికి నిర్మానుష్య ప్రాంతాలలో,ముఖ్యమైన ప్రదేశాలలో పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. పాత నేరస్తుల కదలికలపై దృష్టి సారించాలన్నారు.ఎవరిని కలుస్తున్నారు,వారు ఎటువంటి వ్యక్తులు, ఏదైనా నేరానికి పాల్పడే అవకాశం ఉన్నదా వంటి విషయాలను తెలుసుకోవాల న్నారు.ముఖ్యమైన కూడళ్ళు, రహదారులపై సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని వాటిని పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. శాఖ పరమైన సమస్యలను స్వయంగా తెలపవచ్చు న్నారు. వారి సమస్యలను పరిష్క రించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది వారి విధులను సమర్థ వంతంగా నిర్వహించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ఇన్స్పెక్టర్ మల్లికార్జున, సంతమాగులూరు సీఐ కె.వెంకటరావు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

20 నుంచి ఇంటింటా ఓటర్ల సర్వే

విశాలాంధ్ర - బాపట్ల : సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా తయారీలో భాగంగా ఇంటింటా ఓటర్ల సర్వే నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రధాన కార్యదర్శి వివేక్ యాదవ్ తెలిపారని కలెక్టర్ జె. వెంకటమురళి తెలిపారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈఆర్‌ఓలతో మంగళవారం ఆయన అమరావతి నుంచి వీక్షణ సమావేశంలో కలెక్టర్ ఇతర అధికారులు పాల్గొ న్నారు. ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 18వ తేదీ వరకు ఇంటింటా ఓటర్ల సర్వే ప్రక్రియ జరుగుతుందని చెప్పారు. అక్టోబర్ 19వ తేదీ నుంచి 28వ తేదీ వరకు దరఖాస్తుల పరిశీలన అక్టోబర్ 29వ తేదీన సంక్షిప్త ముసాయిదా ఓటర్ల జాబితా రూపొందించా లన్నారు. సెప్టెంబర్ 29 నుంచి నవంబర్ 28వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరిస్తామన్నారు. డిసెంబర్ 24వ తేదీలోగా అభ్యంతరాలపై వచ్చిన దరఖాస్తుల పరిశీలన, పరిష్కార కార్యక్రమం చేపట్టాలన్నారు. 2025 జనవరి ఒకటో తేదీలోగా నిబం ధనల మేరకు జాబితా సిద్ధమయ్యిందో లేదో పరిశీలించాల న్నారు. 2025 జనవరి ఆరో తేదీన సంక్షిప్త సవరణ ఓటర్ల తుది జాబితా ప్రచురించాలని ఆయన తెలి పారు. ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శ కాలు పక్కాగా అమలు చేయాలన్నారు. జేసీ బి.సుబ్బారావు, జిల్లా రెవిన్యూ అధికారి సీహెచ్ సత్తి బాబు, ఈఆర్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఇంటిపై త్రివర్ణపతాకం రెపరెపలాడాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పిం చిన అమరవీరుల పోరాట స్ఫూర్తితో ప్రతీ హృదయం నిండాలని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. ఆగష్టు15 స్వాతంత్ర్య దినోత్సవం నాడు ప్రతీ ఇంటిపై త్రివర్ణపతాకం రెపరెపలాడాలని ఆయన అభిలాషించారు. ఆజాదీకా అమృత్ మహోత్సవం హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఎదుట ఉన్న తపాలా కార్యాలయం ఎదుట మంగళవారం ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిపేందుకు సర్పంచ్ లకు గతంలో ఎన్నడూ లేనివిధంగా భారీగా నిధులు విడుదల చేయటం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో సోమి ఉదయ్ కుమార్, రాధాకృష్ణ, గుర్రాల ఉమ, నాజర్ వలి ,గోపిశెట్టి రాజశేఖర్, తాడికొండ శ్రీనివాస్, నరసింహ మూర్తి, లక్ష్మీనారాయణ, సాయి తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-రొంపిచర్ల : స్థానిక బీసీ కాలనీలో గల భగత్ సింగ్ భవన్‌లో మంగళవారం భగత్ సింగ్ భవన్ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి వ్యాసరచన పోటీలు విజయవంతంగా జరిగాయి. భగత్ సింగ్ భవన్ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో మండలంలో అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు దుర్వ్యసనాలు-దేశ ప్రగతిపై వాటి ప్రభావాలు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ వ్యాస రచన పోటీలలో మండలంలో వివిధ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుంచి 300 మందికి పైగా విద్యార్థులు హాజరైనారని భగత్ సింగ్ భవన్ నిర్వహణ కమిటీ ముఖ్య కార్యదర్శి ఎస్.రామకృష్ణంరాజు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు ఈ నెల 15న జరిగే 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ భవన్ నిర్వహణ కమిటీ సభ్యులు ఎస్.శేషంరాజు, వి.వెంకట సుబ్బరాజు, కె.శివరావు, బి.శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలుపై రెవెన్యూ గ్రామ సభలు

విశాలాంధ్ర-రెంటచింతల : వివిధ రకాల భూ సమస్యలపై గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ జి కరుణ కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భూ సంబంధితమైన అన్ని రకాల సమస్యల్ని క్షేత్రస్థాయిలో కనుగొని వాటిని పరిష్కరించేందుకు ఈ గ్రామ సభలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రధానంగా నిషేధిత భూములు, చుక్కల భూములు, నోషనల్ ఖాతాలు రెగ్యులర్ మార్పులు, అసైన్డ్ భూములు, అలినేటెడ్ భూముల ఖాతా నంబర్లకు ఆధార్ నంబర్ నమోదు వంటి వివిధ రెవెన్యూ పరమైన అన్ని సమస్యలకు పరిష్కారం చూపేందుకు ఈ సదస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ గ్రామ సభలలో తహసీల్దార్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, మండల, గ్రామ సర్వేయర్, ఆయా గ్రామాలకు చెందిన వీఆర్వోలు హాజరుకానున్నట్లు వివరించారు. ప్రజలు రెవెన్యూ సదస్సు లకు విధిగా హాజరై ఆయా సమస్యలను పరిష్కరించుకోవల్సిందిగా కోరారు. గ్రామ సభల షెడ్యూల్ 16వ తేదీన రెంటాల, 20న మంచికల్లు, 22న పాలువాయి గేట్, 27న తుమృకోట, 29న పసర్లపాడు, 31న జెట్టిపాలెం, సెప్టెం బర్ 3వ తేదీన మల్లవరం, 5న గోలి, 10న మిట్టగుడిపాడు, 12న రెంట చింతల రెవెన్యూ గ్రామంతో గ్రామ సభలు ముగుస్తాయని, గ్రామ సభలు ఉద యం 10 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం ఒంటిగంట వరకు, మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహిస్తామన్నారు.

భూ రికార్డుల గది తనిఖీ

విశాలాంధ్ర-దుర్గి: తహశీల్దార్ కార్యాలయంలోని భూ రికార్డుల గదిని మంగళవారం గురజాల రెవిన్యూ డివి జనల్ అధికారి జి.వి.రమాకాంత్ రెడ్డి తనిఖీ చేశారు. తహ శీల్దార్ ఫణీంద్ర కుమార్‌తో ఆయన చర్చించారు. ఈ సంద ర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం పెండిం గ్ రికార్డులు, సిబ్బంది పనితీరు, ఎన్ని ఖాళీలు ఉన్నాయని అడిగి తెలుసుకు న్నారు. త్వరలో జరబోయే రెవెన్యూ సదస్సులు, ఓటర్ల ప్రక్రియ పై చర్చించామని చెప్పారు. భూ రికార్డులకు సంబంధించి ఆన్లైన్లో డేటా పరిశీలిం చారు. తొలత దుర్గిలో ల్యాండ్ కన్వర్షన్ భూమిని పరిశీలించారు.